



# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక


శుక్రవారం,
ఫిబ్రవరి 6, 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


# కాళేశ్వరంపై సీబీఐ విచారణేమైంది

- ఆరు నెలలైనా ఇంత వరకు అతీ గతీ లేదు
- ఏటీఎం అని విమర్శించిన మోదీ ఎందుకు చర్యలు తీసుకుంటలే
- బీజేపీ, బీఆర్ఎస్ ది వీణావాణి బంధం
- ఎంపీ ఎన్నికల్లో డిపాజిట్లు రాని సన్నాసులు ఎట్ల గెలుస్తరు
- బీఆర్ఎస్ సచ్చి బీజేపీకి అవయవదానం చేసింది
- బీఆర్ఎస్ నుంచి బీజేపీకి ప్రొటెక్షన్ మనీ
- అందుకే కేంద్రం వాళ్ల మీద చర్యల్లేవ్
- బీజేపీ జాతీయ అధ్యక్షుడు గాడిద గుడ్డు తెచ్చిండు
- మూసీకి నిధులివ్వలే.. మెట్రో రైల్ కు పైసలివ్వలే
- బీజేపీ ఒక్క మున్సిపాలిటీ అయినా గెలుస్తదా?
- ప్రజాపాలనపై విషం చిమ్ముతున్న బీఆర్ఎస్
- చొప్పదండి సభలో సీఎం రేవంత్ రెడ్డి

2లో



హైదరాబాద్/ కరీంనగర్: కాళేశ్వరం కుంభకోణంపై సీబీఐ విచారణ చేయాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపి ఆరు నెలలైనా ఇంత వరకు అతీ గతీ లేదని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. ఎన్నికల సమయంలో రాష్ట్రానికి వచ్చిన ప్రధాని మోదీ, హోం



# మీరు చేసింది మహా పాపం...

**గత వైసీపీ ప్రభుత్వం 2022 నివేదికను ఉద్దేశపూర్వకంగా తొక్కిపెట్టిందని ఆరోపణ**

- తిరుమల పవిత్రతను దెబ్బతీయడమే ఉద్దేశం
- జగన్ హయాంలో 219 గుళ్లపై దాడులు
- మొత్తం 10 ఆలయాల్లో నెయ్యి కల్తీ
- భక్తుల మనోభావాలతో ఆడుకున్నారు
- నాటి టీటీడీ చైర్మన్, కొనుగోలు కమిటీకి కల్తీ నెయ్యి గురించి తెలుసు
- దోషులను కఠినంగా శిక్షించడానికి అన్ని చర్యలూ తీసుకుంటాం
- సిట్ సూచనలపై ఏకసభ్య కమిటీ: సీఎం

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో నెయ్యి కల్తీ వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత వైసీపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఈ వ్యవహారాన్ని తొక్కిపెట్టి, భక్తుల మనోభావాలను దెబ్బతీసిందని, ఇది క్షమించరాని మహా పాపం అని ఆయన అభివర్ణించారు. దేవుడితో చెలగాటమాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో హిందూ దేవాలయాలపై జరిగిన దాడులను, అపవిత్ర ఘటనలను గుర్తుచేస్తూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ ఉండవల్లిలో కూటమి నేతల కీలక సమావేశం అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. కరడుగట్టిన నేరస్థులు అసత్యాన్ని ఎలా నమ్మిస్తారో, అలాగే గత పాలకులు ఇప్పుడు మాట్లాడుతున్నారని చంద్రబాబు అన్నారు. "సీబీఐ నివేదికలో కల్తీ లేదని ఎక్కడా చెప్పలేదు. అయినా, కల్తీ జరగలేదని

- మిగతా 2వ పేజీలో

# బొగ్గు గని ప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి...

- మృతుల కుటుంబాలకు నష్ట పరిహారం
- మేఘాలయ బొగ్గు గనిలో పేలుడు, 16 మంది కార్మికులు మృతి
- ప్రమాదంపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి, పరిహారం ప్రకటన
- మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షలు, క్షతగాత్రులకు రూ. 50 వేలు సాయం
- ఘటనపై సమగ్ర విచారణకు మేఘాలయ ప్రభుత్వం ఆదేశం
- బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసిన సీఎం సంగ్మా

2లో





## రాజకీయంగా ఎదుర్కోలేకనే
# జాతి ప్రస్తావన

- వెలమ సామాజిక వర్గాన్ని టార్గెట్ చేయడం సరికాదు
- రేవంత్ అన్ని మర్యాదలు అతిక్రమించి మాట్లాడారు
- జగిత్యాల ఎమ్మెల్యేకు క్లీన్ చిట్ రాజ్యాంగ అవమానమే
- సంజయ్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి
- మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

2లో








# కేసీఆరే జాతిపిత

- రేవంత్ బూతు పిత
- ఆరు గ్యారెంటీలు గల్లంతు
- మహిళలకు ఉచిత ప్రయాణం..
- పురుషులకు డబుల్ చార్జీ
- పథకాలు ఎగ్గొట్టిన సర్కారు గజ్వేల్ లో మాజీ మంత్రి హరీశ్ రావు

# మోదీపై దాడికి కుట్ర!

- ఆయనను నేనే సభకు రావొద్దన్నా
- విపక్ష ఎంపీలు ప్రధానిని చుట్టుముట్టారు
- కాంగ్రెస్ గందరగోళానికి యత్నించింది
- పార్లమెంటు చరిత్రలోనే ఇదొక మచ్చ
- స్పీకర్ ఓం బిర్లా కీలక వ్యాఖ్యలు

# ప్రతిపక్ష నేతను మాట్లాడనివ్వండి



- రాహుల్‌పై వ్యాఖ్యలకు జేపీ నడ్డాపై ప్రియాంక ఆగ్రహం
- కేంద్రం ఏం భయపడుతోందో చెప్పాలని ప్రశ్న
- భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందంపై ప్రశ్నించేందుకే అడ్డంకులా అని వ్యాఖ్య

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవ ఆధ్వర్యంలో ఘనంగా గౌడ ఆత్మీయ సన్మానం-సర్పంచ్ ,ఉప సర్పంచ్ లకు ఘన సన్మానం!

**విద్య, ఉపాధి, పారిశ్రామిక, రాజకీయ రంగాలలో రాణించాలి- పల్లె లక్ష్మణ గౌడ్**

**గౌడ విద్యార్థులంతా అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి- బద్దం ధనుంజయ్ గౌడ్**

**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ను స్ఫూర్తిగా తీసుకొని బహుజన రాజ్యం సాధించాలి**

**సిని హీరో పంజాల జై హింద్ గౌడ్**







హైదరాబాద్ రవీంద్ర భారతి వార్త మిర్రర్ ప్రతినిధి : హైదరాబాద్ రవీంద్ర భారతిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవ ఆధ్వర్యంలో తెలంగాణలో నూతనంగా గెలిచినా సర్పంచ్, ఉప సర్పంచులకు గౌడ ఆత్మీయ సన్మానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవ జాతీయ అధ్యక్షులు పంజాల జై హింద్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్, ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర మహిళా సంఘం ఉపాధ్యక్షులు రేఖాగౌడ్, తెలంగాణ ఉద్యమ నాయకుడు చెరుకు సుధాకర్ గౌడ్, రాష్ట్ర గౌడ సంఘం నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు, ఈ కార్యక్రమానికి విజయవాడ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ పలు రాష్ట్రాల నుంచి గౌడ ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు, ఈ కార్యక్రమానికి సినీ నటుడు సుమన్ కార్యక్రమ ప్రారంభానికి ముందే వచ్చి తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ గౌడ్ చేతుల మీదుగా మెమొంటో అందుకున్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఆగస్టు 18 నాడు సర్పంచులే గ్రామ గ్రామాన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్, ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో విదేశీ విద్య స్కాలర్షిప్ అందుకొని,గౌడ విద్యార్థులంతా అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న సేన అధ్యక్షులు జైహింద్ గౌడు మాట్లాడుతూ విద్య ఉపాధి పారిశ్రామిక రాజకీయ రంగాలలో రాణించాలని తెలిపారు. అనంతరం సర్పంచ్ ఉపసర్పంచ్ లకు ఘనంగా సన్మానించారు, అనంతరం వేదికపైన రాష్ట్రస్థాయి గవడ సంఘం నాయకులను ఘనంగా సన్మానించారు




# మాస్టర్‌చెఫ్ ఇండియాలో చరిత్ర సృష్టించిన తల్లి కూతురు జోడీ

**తెలుగు రాష్ట్రాల నుంచి తొలి జోడిగా ఎంపికైన సాయి శ్రీ చందన**

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 5 : మంచిర్యాల జిల్లా రైతు ముద్దు బిడ్డ రాచకొండ కుటుంబానికి చెందిన సాయి శ్రీ రాచకొండ మరియు ఆమె తల్లి చందన రాచకొండ ప్రతిష్ఠాత్మకమైన మాస్టర్‌చెఫ్ ఇండియా కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాల నుంచి మొట్టమొదటి జోడిగా ఎంపిక కావడం గర్వకారణమని గ్రామ భారతి సూర్యకళ పేర్కొన్నారు. ప్రకృతి రైతుల శ్రేయోభిలాషిగా ఈ విజయం తనకు అమితానందాన్ని కలిగించిందని ఆమె తెలిపారు. ఈ సీజన్‌లో తొలిసారిగా మాస్టర్‌చెఫ్ ఇండియాలో జోడి విధానాన్ని ప్రవేశపెట్టగా, అందులో మదర్ అండ్ డాటర్ జోడీగా సాయి శ్రీ చందన రాచకొండలు పాల్గొని ఎంపిక కావడం విశేషమన్నారు. సాయి శ్రీ రాచకొండ, రవి చంద్ర రాచకొండ చందన రాచకొండ దంపతుల ముద్దుల కూతురు. వంటపై ఉన్న ఆసక్తి, అభిరుచితో ఆమె తెలుగు మాస్టర్‌చెఫ్ సీజన్1లో పాల్గొని టాప్6 వరకు నిలిచింది. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఎల్లిపాయకారం రెస్టారెంట్కు కోఫౌండర్‌గా పనిచేస్తూనే, కుటుంబ వ్యాపారమైన సిరి క్యాటరింగ్ బాధ్యతలను కూడా సాయి శ్రీ నిర్వహిస్తోంది. వృత్తి జీవితంలో విజయవంతంగా ముందుకు సాగుతున్న సమయంలో, మాస్టర్‌చెఫ్ ఇండియా జోడి ఆడిషన్స్ జరుగుతున్నాయని తెలుసుకుని తల్లి చందన రాచకొండతో కలిసి ఆడిషన్స్‌లో పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా 3000 మందికి పైగా పాల్గొన్న ఆడిషన్స్‌లో టాప్25లో స్థానం సంపాదించి, ప్రస్తుతం టాప్12లో కొనసాగుతూ, తెలుగు రాష్ట్రాల నుంచి మాస్టర్‌చెఫ్ ఇండియాలో పాల్గొన్న మొదటి జోడిగా చరిత్ర సృష్టించారు. మాస్టర్‌చెఫ్ ఇండియా వేదికపై తెలంగాణ వంటకాల సంస్కృతిని జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే ప్రయత్నంలో భాగంగా వీరి వంటలకు న్యాయనిర్ణేతలు చెఫ్ వికాస్ ఖన్నా, చెఫ్ రణవీర్ బ్రార్, చెఫ్ కునాల్ కపూర్ల నుంచి ప్రశంసలు అందుకుంటున్నారు.

పోటీలో పాల్గొనడమే ఒక విజయం కాగా, చివరి వరకు నిలిచి మాస్టర్‌చెఫ్ బిరుదును సొంతం చేసుకుంటారని అభిమానులు, శ్రేయోభిలాషులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# 28వ వార్డు అభివృద్ధికై కారు గుర్తుకు ఓటు వేసి గుమ్మల సరిత మల్లేశం ను గెలిపించండి- డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

**భువనగిరి 28వ వార్డులో గులాబీ జెండాలతో కదానా రంగంలోకి దిగీన గులాబీ మహిళ దళం.!**

**గుమ్మల సరిత మల్లేశం గెలుపుకై ఇంటింటి ప్రచారంలో పాల్గొంటున్న గులాబీ శ్రేణులు**







యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 28వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన గుమ్మల సరిత మల్లేశం గెలుపుకై ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు, ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత డాక్టర్ ర్యాకల -శ్రీనివాస్ 28వ వార్డు ఓటర్లతో మాట్లాడుతూ వార్డు అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి గుమ్మల సరిత మల్లేశం గెలుపుకై కృషి చేయాలని తెలిపారు. ఈ వార్డు లో మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని గులాబీ జెండాలు చేత భూని గుమ్మల సరిత మల్లేశం గెలుపుకై కథనరంగంలోకి దిగారు. ఇంటింటి ప్రచారంలో జెండాలు చేతగూని కారు గుర్తుకు ఓటు వేయాలని గులాబీ శ్రేణులు ప్రచారంలో పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీలోకి పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు చేరిక

**.మాణికేశ్వర్ నగర్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఆదం సంతోష్ కుమార్**



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 5 : సికింద్రాబాద్ నియోజకవర్గం మాణికేశ్వర్ నగర్‌కు చెందిన దాదాపు పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆలకుంట గణేష్ ఆధ్వర్యంలో మాణికేశ్వరీ నగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సికింద్రాబాద్ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆదం సంతోష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలోకి నూతనంగా చేరిన పలువురిని ఆదం సంతోష్ కుమార్ పార్టీ కండువాలు కప్పి అభినందించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆలకుంట గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ విధానాలపై నమ్మకంతో తామంతా పార్టీతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలందరినీ కలుపుకొని పార్టీని మరింత పటిష్టంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఆలకుంట గణేష్ తెలిపారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఈ చేరికలు దోహదపడతాయని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వేముల శ్రీనివాస్, గండికోట కుమార్, అలకుంట లింగయ్య, వరికుప్పల రవి, ఈ. నరసింహ, కే. నరసింహ, శంకర్, ముత్యాలు, జి. వెంకటేష్, పి. కుమార్, ఆలకుంట బుచ్చయ్య, అలకుంట సత్తయ్య, ఆలకుంట ముత్యాలు, ఆలకుంట ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.





# ఓయూలో పరిపాలనా నైపుణ్యాల పెంపు నాన్-టీచింగ్ సిబ్బందికి రెండు రోజుల అకౌంటింగ్ శిక్షణా కార్యక్రమం ప్రారంభం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 5 : ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ (ఖజజ&దీవీ) లో నాన్–టీచింగ్ సిబ్బంది కోసం ప్రత్యేకంగా రూపొందించిన రెండు రోజుల అకౌంటింగ్ శిక్షణా కార్యక్రమం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. విశ్వవిద్యాలయ స్థాయి ఆర్థిక లావాదేవీలలో ఖచ్చితత్వాన్ని పెంపొందించడం, పరిపాలనా ప్రమాణాలను మరింత మెరుగుపరచడం ఈ శిక్షణా కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఇంద్రకంటి శేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కళాశాల స్థాయి అకౌంటింగ్‌లో సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉండటం అత్యంత అవసరమని తెలిపారు. నగదు పుస్తక నిర్వహణ, బడ్జెట్ నియంత్రణ వంటి అంశాలు కేవలం గుమస్తా పనులు కాకుండా, సంస్థ జవాబుదారీతనానికి పునాదులుగా నిలుస్తాయని ఆయన స్పష్టం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, విశ్వవిద్యాలయ సుపరిపాలనకు తప్పులేని ఆర్థిక రిపోర్టింగ్, పకడ్బందీగా డాక్యుమెంటేషన్ ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఇలాంటి శిక్షణా కార్యక్రమాల ద్వారా సిబ్బంది నైపుణ్యాలు పెరిగి, పారదర్శక పాలన సాధ్యమవుతుందని ఆయన అన్నారు.

**సాంకేతిక సెషన్లు:** జ్యోతి ప్రజ్వలన, వర్క్‌షాప్ మెటీరియల్ పంపిణీ అనంతరం మొదటి రోజు సాంకేతిక సెషన్లు నిర్వహించారు.

**మొదటి సెషన్:** 'కళాశాల స్థాయి అకౌంటింగ్ విధానాలు' అనే అంశంపై కామర్స్ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ వి. అప్పారావు శిక్షణ ఇచ్చారు. కళాశాల ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన నియమ నిబంధనలు, విధివిధానాలపై ఆయన సమగ్రంగా వివరించారు.

**రెండవ సెషన్:** 'నగదు పుస్తక తయారీలో మెళకువలు' అనే అంశంపై కళాశాల వైస్–ప్రిన్సిపాల్, కామర్స్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ కమటం శ్రీనివాస్ శిక్షణ అందించారు. దైనందిన ఆర్థిక లావాదేవీలను ఎలా ఖచ్చితంగా నమోదు చేయాలనే అంశాన్ని ప్రాక్టికల్‌గా వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో నాన్–టీచింగ్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని అకౌంటింగ్‌కు సంబంధించిన అనేక అంశాలపై అవగాహన పెంచుకున్నారు.



## ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె ను జయప్రదం చేయండి

### నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

### ఆశా వర్కర్లకు రూ.26 వేల వేతనం,రూ.10 వేల పెన్షన్ ఇవ్వాలి

కాప్రా, వార్త మిర్రర్,ఫిబ్రవరి 05:తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని యూనియన్ నాయకులు లత పిలుపునిచ్చారు.గురువారం మల్లాపూర్ యు.పి.హెచ్.సి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లతో కలిసి ఆరోగ్య కేంద్ర డాక్టర్‌కు తమ డిమాండ్లతో కూడిన మెమొరండంను సమర్పించారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు లత, సిఐటియు మేడ్చల్ జిల్లా నాయకులు ఉన్నికృష్ణ లు మాట్లాడుతూ... ఆశా వర్కర్లపై పెరుగుతున్న పనిభారం, తగిన వేతనం లేకపోవడం, ఉద్యోగ భద్రత లేకుండా పనిచేయాల్సిన పరిస్థితులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆరోపించారు. ప్రజారోగ్య వ్యవస్థలో కీలకంగా పనిచేస్తున్న ఆశా వర్కర్లకు కనీస హక్కులు కూడా కల్పించకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. ఆశా వర్కర్లకు నెలకు కనీస వేతనం రూ.26,000, పెన్షన్ రూ.10,000 మంజూరు చేయాలని, పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ సమ్మె అవసరమని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ యు.పి.హెచ్.సి ఆశా వర్కర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



### ఖాళీ మాటల యుగానికి ఫుల్‌స్టాప్ -- బీఆర్ఎస్ యుగానికి శ్రీకారం

### - రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

కల్వకుర్తి, ఫిబ్రవరి 5 వార్త మిర్రర్ ప్రతినిధి:-

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 2, 3వ వార్డుల్లో ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు సువర్ణ దేవేందర్ నాయక్, రాములు నాయక్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచార కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రజలను నేరుగా కలుసుకుంటూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలియజేశారు.ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని, ప్రతి వర్గానికి న్యాయం చేసే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని అన్నారు. కల్వకుర్తి మున్సిపాలిటీలో 2, 3వ వార్డుల్లో ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి పనులను కొనసాగించాలంటే అనుభవం, ప్రజల మధ్య ఉన్న నాయకత్వం కలిగిన సువర్ణ దేవేందర్ నాయక్, రాములు నాయక్ ని గెలిపించాల్సిన అవసరం ఉందని ప్రజలను కోరారు.



## వార్డు అభివృద్ధి హామీల పత్రం

### - ఆరో వార్డు బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి నాప రేణుక శివ

కల్వకుర్తి, ఫిబ్రవరి 5 వార్త మిర్రర్ ప్రతినిధి:-

ఆరో వార్డు బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థిగా ముందుకు వచ్చిన నాప రేణుక శివ సిలార్‌పల్లి గ్రామంలో తను "అమలు చేసే హామీల పత్రం" (మేనిఫెస్టో) ను ప్రజలకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా వారు గురువారం ఇంటింటి ప్రచారం ద్వారా గ్రామస్తులను నేరుగా కలిశారు. వార్డు లోని సమస్యలను శాశ్వత పరిష్కారాలు చూపే విధంగా తమ ప్రణాళికను ప్రజలకు తెలియజేశారు. ప్రజల సమస్యలను తెలుసుకోవడం, వాటికి పరిష్కారం చూపడం నా మొదటి ప్రాధాన్యత అని, మాటలకే పరిమితం కాకుండా, నిజమైన పని ద్వారా మార్పును తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకున్నారని అన్నారు. వార్డు అభివృద్ధి, మౌలిక వసతుల అభివృద్ధి, రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, శుభ్రత వంటి సమస్యలను గెలిసిన వెంటనే పరిష్కరించేందుకు కార్యాచరణ సిద్ధంగా ఉందని తెలిపారు. మేనిఫెస్టో లో "అమలు చేసే హామీల పత్రం" లో ప్రతి పనిని స్పష్టమైన విధానంలో, ప్రజలకు అందుబాటులో ఉంచే విధంగా చేస్తానని తెలిపారు.



### మామిడి తోటలను సందర్శించిన ఉద్యాన అధికారిని స్వాతి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 5

జగిత్యాల్ నియోజకవర్గం ఉద్యాన అధికారిని కందుకూరి స్వాతి రాయికల్ మండలంలోని కట్కాపూర్, ఉప్పుమడుగు, రామాజీపేట గ్రామాల్లోని మామిడి తోటలను పరిశీలించి ప్రస్తుతం చేపట్టే సస్య రక్షణ చర్యలను రైతులకు వివరించడం జరిగింది. ప్రస్తుతం మామిడి తోటలు పిందె కట్టే దశలో ఉన్నాయి. ఈ సమయంలో నీటి ఎద్దడికి గురిచేయకుండా సక్రమంగా నీటి తడులు అందించాలి. లేనిచో కట్టిన పిందె రాలిపోయే అవకాశం ఉంటుంది. అదేవిధంగా తేనెమంచు పురుగు, తామర పురుగు వంటి రసం పీల్చు పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్న తోటల్లో ఇమిడాక్లోప్రిడ్ 4 ఎంఎల్ లేదా తయోమెథక్సిమ్ 4గ్రాములు,వేపనూనె (10000 పిపిఎం ) 20 ఎంఎల్ 10 లీటర్ల నీటికి కల్పి స్ప్రే చేయాలి. బూడిద తెగులు ఆశించిన తోటలకు హేగ్జాకోనాజోలు 20 ఎం ఎల్ 10 లీటర్ల నీటికి కల్పి స్ప్రే చేయాలి. పిందె బఠాణి సైజు దశలో పిందె రాలడాన్ని నివారించుటకు ప్లానోఫిక్స్ అనే హార్మోనును 2.5 ఎంఎల్ 10 లీటర్ల నీటికి కల్పి స్ప్రే చేయాలి. పిందెలు నిమ్మకాయ సైజు దశలో ఉన్నప్పుడు కాయ సైజు త్వరగా పెరగడానికి 13-0-45 100 గ్రాములు 10 లీటర్ల నీటికి కల్పి స్ప్రే చేయాలి. ఈ కార్యక్రమం లో రాయికల్ ఉద్యాన విస్తరణ అధికారి రాజేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాఖ్యలపై భగ్గుమన్న వెలమ సంఘం

### వెలమల పై కక్ష సాధింపు మానుకోండి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 5జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం రోజున పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వెలమ సంక్షేమ సంఘం సభ్యులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా అన్ని కులాల, సామాజిక వర్గాల, ప్రజలను సమానంగా చూస్తానని ప్రమాణం చేసి ముఖ్యమంత్రి కాగా రాజ్యాంగబద్ధంగా ఆయన చేసిన ప్రమాణాన్ని తరుచుగా విస్మరిస్తూ వెలమ కులం మీద విరుచుక పడుతూ వెలమలపై కాక్ష్య సాధింపుకు దిగుతున్నారని వ్యక్తులతో రాజకీయ వైరుధ్యాలు ఉంటే అట్టి వ్యక్తులతో చూసుకోవాలి కానీ పదే పదే వెలుమ కులాన్ని దూషిస్తూ వ్యాఖ్యలు చేయడం వలన మా మనోభావాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై ఇలాగే ప్రవర్తిస్తే ఎట్టిపరిస్థితులలో ఊరుకునేది లేదు అని, కాంగ్రెస్ పార్టీలో ఉన్న వెలమ నాయకులు ఆలోచించి రేవంత్ రెడ్డి ని గట్టిగా నిలదీయాలి అని ఇకనైనా మంచి బుద్దిని నేర్పాలని హితువు పలికారు. ఆయన రావుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా చేస్తున్న వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ ఐ కమాండ్ దృష్టికి తీసుకుపోయి ముఖ్యమంత్రి పై చర్యలు తీసుకునేలా చేయాలని సూచించారు. ఇకనైనా ముఖ్యమంత్రి తీరు మార్చుకోకుంటే వచ్చే ఎన్నికలల్లో మా వెలమల సత్తా ఎందో చూపిస్తామని హెచ్చరించారు. కేసీఆర్ వెలమ జాతిలో పుట్టి తెలంగాణ రాష్టం రావడానికి చేసిన కృషి వలన ఆయనను జాతి పితా అని అభిమానులు గౌరవంగా సంబోధిస్తే మీకు వచ్చిన భాధ ఎంది అని వారు ప్రశ్నించారు. పదే పదే వెలమ జాతిని కించపరుస్తూ ఉంటే చట్టపరంగా, న్యాయబద్ధంగా వెళ్లేందుకు కూడ వెనుకడుగు వేయక తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో దుగ్యాల రాజేశ్వర్ రావు, యాచమనేని శ్రీనివాసరావు, సంతోష్ రావు, జకిలేటి హరీష్ రావు, జకిలేటి రాజశేఖర్ రావు, ప్రశాంత్ రావు, యాచమనేని కిరణ్ రావు, లక్మణ్ రావు, దాసరపు వేణు రావు, కరుణాకర్ రావు, దుగ్యాల రమాపతి రావు, దుగ్యాల శ్రీనివాస్ రావు, సాగర్ రావు, రత్నాకర్ రావు మండల వెలమ సభ్యులు పాల్గొన్నారు.

## రవీంద్ర భారతిలో గౌడ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో హీరో సుమన్ ని సన్మానించిన- బద్దం ధనుంజయ్ గౌడ్





హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధిహైదరాబాద్ రవీంద్ర భారతిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవ ఆధ్వర్యంలో తెలంగాణలో నూతనంగా గెలిచిన గౌడ సర్పంచ్, ఉప సర్పంచుల ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి విచ్చేసిన సినీ హీరో సుమన్ ని శాలువాతో సత్కరించి, మెమెంటో అందించిన తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సినిమా రంగంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్రని సినిమా గా తీసి పాన్ ఇండియా లెవెల్ లో ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలిపారు. దానికి సుమన్ సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పై బాహుబలి లెవెల్ లో సినిమా రావాలని నాకు ఉందని తెలిపారు తప్పకుండా సినీ పరిశ్రమలో మాట్లాడతానని తెలిపారు

## చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధుల బహిష్కరణ

### వెంటనే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావాలి -బాల్యం వెంకటాచలం



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిచేవెళ్ల కోర్ట్ నందు ప్రాక్టీస్ చేస్తున్న స్వప్న అడ్వకేట్ ని చంపినందున చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్ట్ బాయకాట్ మరియు ధర్నా చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాయకాట్ మరియు విధుల బహిష్కరణ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బాల్యం వెంకటాచలం మాట్లాడుతూ వెంటనే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తేవాలని పిలుపునిచ్చారు. అదే విధంగా మరి ఎక్కడ న్యాయవాదుల పైన ఎలాంటి దాడి జరిగిన నిందితులని కఠినంగా శిక్షిచాలని కోరారు.ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులు ఉడుగు శ్రీనివాస్,ఎలామోని శ్రీను, ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్, జెల్ల రమేష్, దగ్గర. శ్రీశైలం, జంగయ్య తడక మోహన్,పాల పరమేష్, సుర్వి విజయ్, భరత్ చంద్ర, మల్లికార్జున,శ్రీశైలం, శ్రీకాంత్, అతదితరులు పాల్గొనడం జరిగింది.

## మాజీ ఎంపీపీ మంచి కంటిజనార్ధన్ గుప్త జ్ఞాపకార్థం

### ఉచిత డెంటల్ హెల్త్ క్యాంప్ ప్రారంభం



సంస్థాన్ నారాయణపూర్ ఫిబ్రవరి 05( వార్త మిర్రర్): నారాయణపురం మండల కేంద్రంలో సాయి మంచికంటి మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల కీర్తిశేషులు మాజీ ఎంపీపీ మంచికంటి జనార్ధన్ గుప్త జ్ఞాపకార్థం ఉచిత డెంటల్ ఔ హెల్త్ క్యాంప్ ప్రారంభించినసర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ప్రముఖ వ్యాపారవేత్త మంచికంటి భాస్కర్- ప్రమీల, డాక్టర్ మంచికంటి వెంకటేష్ ఎండిఎస్ మాక్సిల్లోఫేషియల్ ప్రోస్తోడాంటిస్ట్ ఔ ఇంప్లాంటాలజిస్ట్ , డాక్టర్ మంచికంటి రాజేశ్వరి కాస్మెటిక్ డెంటల్ సర్జన్, డాక్టర్ గుత్త శశిధర్ రెడ్డి యశోద వైద్య నిపుణులు,ఉస్మానియా వైద్య నిపుణులు డాక్టర్ ఫాల్గున్ ఆధ్వర్యంలో ఉచిత డెంటల్ ఔ హెల్త్ క్యాంప్ ప్రారంభించారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేసి ఈసీజీ చెకప్ లు కూడా చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చౌటుప్పల్ లోని సాయి మంచికంటి ఆసుపత్రిలో ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉన్న సంప్రదించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, మాజీ సర్పంచులు దేశిడి నరేందర్ రెడ్డి, కొండ్రెడ్డి నరసింహ, వార్డు మెంబర్లు, సూరపల్లి వెంకటేష్, సింగపంగా ప్రశాంతి రమేష్,మాజీ ఎంపీటీసీ బచ్చన్న గోని గాలయ్య, ఉప్పల నాగరాజు, రాచకొండ రమేష్, గునిగంటి రాజు, మారగోని శంకర్, బద్దుల మురళి, కొండ నవీన్ యాదవ్, ఈసం శివకుమార్, మహ్మద్ అర్షద్, బానోతు కిరణ్ పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి శివాలయంలో ద్వాదశ జ్యోతిర్లింగాల అభిషేకం



దేవరకొండ ఫిబ్రవరి 05 వార్త మిర్రర్::దేవరకొండ పట్టణంలోని నందీశ్వర్ నగర్ లో గల శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో 24 వ, ద్వాదశ జ్యోతిర్లింగాల అభిషేక మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం 4 - 30 నిమిషాలకు సుప్రభాతం 5 గంటలకు నిత్య పూజ నిర్వహించి 8 30 నిమిషాలకు దేవరకొండ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నుండి విశిష్ట నదుల నుండి తెచ్చిన జలములు, పంచామృతము, పండ్లు రసములు, మేళ తాళములతో ఊరేగింపుగా ఆలయ కమిటీకి శివదీక్ష సేవా సమితి , గీతా సత్సంగ సమితి, శివ స్వాముల చే దేవాలయానికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జరిగిన అభిషేక కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళా భక్తులు పాల్గొనగా శివమాల ధారణ చేసిన భక్తులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బిక్కుమాండ్ల బాల నరసింహ, అధ్యక్షులు పానుగంటి మల్లయ్య , ప్రధాన కార్యదర్శి శీల వెంకన్న, కోశాధికారి సముద్రాల నరహరి, దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ,దాతలు కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.


## తాండ్ర కృష్ణ గౌడ్ దశదిన ఖర్మ కార్యక్రమంలో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్..



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తాండ్ర రాంచందర్ గౌడ్, తాండ్ర మహిపాల్ గౌడ్ ల తండ్రి మియాపూర్ గ్రామవాసి కీ.శే. తాండ్ర కృష్ణ గౌడ్ దశదిన ఖర్మ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులతో కలిసి పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ ఈ కార్యక్రమంలో యలమంచి ఉదయ్ కిరణ్, మన్నేపల్లి సాంబశివరావు, దోర్నాల రవికుమార్ గౌడ్, కుడుకుంట్ల రాంబాబు, సురేష్ , సత్యరాజ్, కామినేని వాసు, సత్తి రెడ్డి, కృష్ణాగౌడ్, ఉరిటి వెంకట్రావ్, మోహన్ ముదిరాజ్ , ఎల్లెంకి శ్రీనివాస్ గౌడ్, జర్నలిస్ట్ లు మల్లని అశోక్, బండి రామకృష్ణ గౌడ్ తదితరులు పుర ప్రముఖులు పాల్గొని పూలు సమర్పించి అంజలి ఘటించారు.

## గ్రేటర్ కమ్యూనిటీలా? లేక గ్రేటర్ దోపిడీలా?

### ... సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జితేందర్ రావు తనుగుల



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 5....నగరాలు విస్తరిస్తున్న కొద్దీ "గ్రేటర్ కమ్యూనిటీలు" అనే భావన ప్రజల్లో ఆశగా మారిందని సీనియర్ జర్నలిస్ట్ డా. జితేందర్ రావు తనుగుల పేర్కొన్నారు. భద్రత, సౌకర్యాలు, పరిశుభ్రత, సమిష్టి జీవనం అంటూ ప్రచారం చేసిన గేటెడ్ కమ్యూనిటీలు, అనేక అపార్టుమెంట్లు, కాలనీలు, విల్లా ప్రాజెక్టుల్లో నేడు ఇంటి యజమానులపై ఆర్థిక దోపిడీకి కేంద్రాలుగా మారుతున్నాయని ఆయన విమర్శించారు. ఇంటి యజమానుల ప్రయోజనాల కోసం ఏర్పడిన అసోసియేషన్లు, కొందరి వ్యక్తిగత లాభాల కోసం పనిచేసే అధికార దుర్వినియోగ సంస్థలుగా మారడం ఆందోళనకరమని తెలిపారు. యజమానుల అనుమతి లేకుండా మెయింటెనెన్స్ చార్జీలు పెంచడం, ఖర్చుల వివరాలు వెల్లడించకపోవడం, ప్రశ్నించిన వారిపై ఒత్తిడి తెచ్చడం వంటి చర్యలు సాధారణమయ్యాయని అన్నారు. మెయింటెనెన్స్ పేరుతో అవసరం లేని సేవలకు డబ్బులు వసూలు చేయడం, టెండర్ విధానం లేకుండా కాంట్రాక్టులు అప్పగించడం వల్ల యజమానులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఆడిట్ నివేదికలు స్పష్టంగా చూపించకపోవడం ఆర్థిక అక్రమాలకు దారితీస్తోందని అన్నారు. వృద్ధులు, ఒంటరి యజమానులు ఎక్కువగా వేధింపులకు గురవుతున్నారని, ఈ పరిస్థితికి అడ్డుకట్ట వేయాలంటే మెయింటెనెన్స్ చార్జీలపై స్పష్టమైన మార్గదర్శకాలు, ఖాతాల పారదర్శకత, అసోసియేషన్ పదవులకు కాల పరిమితి అవసరమని సూచించారు. గ్రేటర్ కమ్యూనిటీలు దోపిడీకి కాదు, సమిష్టి అభివృద్ధికి చిహ్నంగా ఉండాలని ఆయన అన్నారు.

## నీళ్ల లింగస్వామి గౌడ్ ని సన్మానించి మెమొంటో అందించిన -
## - బద్దం ధనుంజయ్ గౌడ్, చెరుకు సుధాకర్ గౌడ్



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి

హైదరాబాద్ రవీంద్రభారతిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేన ఆధ్వర్యంలో నూతనంగా సర్పంచ్ ఉప సర్పంచ్ గా ఎన్నికైన వారికి గౌడ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నీళ్ల లింగస్వామి గౌడ్ ను సన్మానించి మెమొంటో అందించిన తెలంగాణ ఉద్యమకారుడు చెరుకు సుధాకర్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్, వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గౌడ సామాజిక వర్గం బలోపేతానికి కృషి చేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే గౌడ ఆత్మీయ సమ్మేళనాలకు, సభలకు, సమావేశాలకు హాజరవుతూ సభలు విజయవంతం కావడంలో నీళ్ల లింగస్వామి గౌడ్ కృషి ఉందని తెలిపారు




## బద్దం ధనుంజయ్ గౌడ్ కు గజమాలతో ఘనంగా
## సన్మానించిన -- పంజాల జై హింద్ గౌడ్, రేఖ గౌడ్

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధిహైదరాబాద్ రవీంద్రభారతిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవ ఆధ్వర్యంలో తెలంగాణలో నూతనంగా గెలుపొందిన గౌడ సర్పంచ్, ఉప సర్పంచుల సన్మాన మహోత్సవానికి సహకరించిన తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ ను గజమాలతో ఘనంగా సన్మానించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవ జాతీయ అధ్యక్షులు, సినీ హీరో పంజాల జైహింద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళ ఉప అధ్యక్షురాలు రేఖ గౌడ్, ఈ సన్మాన కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ ఉద్యమకారుడు చెరుకు సుధాకర్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్, రాష్ట్ర గౌడ సంఘం నాయకులు తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు



## నైతిక విలువలపై అవగాహన కార్యక్రమం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 5

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రముఖ సైకాలజిస్ట్, మోటివేటర్ గంపా నాగేశ్వర్ రావు చే బెస్ట్ ట్రైనర్ అవార్డ్ గ్రహీత శ్రీ సుధీర్ వి.ఆర్.డి చే పదవ తరగతి విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్మెంట్ (నైతిక విలువలు), విద్యార్థి ఉన్నతంగా ఎదగడానికి చక్కని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బోల్లె చిన్నయ్య, ఉపాధ్యాయులు వేణు, శంకరయ్య, సురేష్, సంజయ్, రాజగోపాల్, వంశీ, హుస్సేన్, కమరుద్దీన్, భవాని, శైలజ, పుష్పలత, పాఠశాల మాజీ చైర్మన్ జక్కుల రాజేంద్రప్రసాద్, విద్యార్థిని విదార్థులు పాల్గొన్నారు.



## 1వ వార్డు అభివృద్ధికై హస్తం
## గుర్తుకు ఓటు వేసి కల్లెట్ల చంద్రకళ ను గెలిపించండి

### నల్లగొండ జిల్లా సగర సంఘం అధ్యక్షులు నేర్లకంటి రవికుమార్ సగర

చండూరు వార్త మిర్రర్ ప్రతినిధి

చండూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 1వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కల్లెట్ల చంద్రకళ- మారయ్య సగరను భారీ మెజార్టీతో గెలిపించాలని నల్లగొండ జిల్లా సగర సంఘం అధ్యక్షులు నేర్లకంటి రవికుమార్ సగర ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో 1వ వార్డుని అభివృద్ధి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు ప్రజలు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# శివరాత్రి ఉత్సవాలపై సమీక్ష సమావేశం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 5

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని కొత్తపేట శ్రీ రాజరాజేశ్వర నాగాలయం లో నిర్వహించే శివరాత్రి జాతర ఉత్సవాలపై ఆలయ కమిటీ నిర్వాహకులు మండల అధికారులతో గురువారం ఆలయ ప్రాంగణంలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తహసిల్దార్ నాగార్జున, ఎస్సై సుధీర్ రావు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యంగా తాగునీరు, టాయిలెట్లు, మెడికల్ కిట్లు, బస్సు రవాణా సౌకర్యాలు, అంబులెన్స్ సౌకర్యాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఎస్సై సుదీర్ రావు మాట్లాడుతూ... ఉత్సవాలను నిర్ణీత సమయానికే నిర్వహించేలా ఆలయ కమిటీ చర్యలు తీసుకోవాలని అన్నారు. జాతర ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఉత్సవాల్లో అందరూ పోలీసు వారికి సహకరించాలని, జాతర ఉత్సవాలకు ఆటంకం కలిగించిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం కొత్తపేట సర్పంచ్ మీనుగు అంజయ్య మాట్లాడుతూ జాతర ఉత్సవాలకు అధికారులతో పాటు గ్రామ ప్రజలందరూ సహకరించి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. అలాగే రాత్రిపూట నడిచే కొత్తపేట - జగిత్యాల బస్సు



సౌకర్యాన్ని పునరుద్ధరించాలని ఆర్టీసీ అధికారి ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సుష్మ, ఆలయ ఈవో విక్రమ్, వైద్యధికారి సతీష్, ఆర్టీసీ అధికారి రవీందర్, ఆలయ కమిటీ చైర్మెన్ దానవేని రాము, డైరెక్టర్లు వెంకట్, సత్తన్న, సత్యనారాయణ, ముత్యం, కొత్తపేట సర్పంచ్ రాజగంగు - అంజయ్య, ఒడ్డెర కాలనీ సర్పంచ్ చంద్రశేఖర్ లతో పాటు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# హస్తినాపురం అగ్రికల్చర్ కాలనీ లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ సుజాత నాయక్

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హస్తినాపురం డివిజన్ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులు కేటాయింపు**

**కార్పొరేటర్ సుజాత నాయక్ వెల్లడి**



ఎల్బీనగర్ 5 ఫిబ్రవరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిన నాటి నుండి హస్తినాపురం డివిజన్ కు కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, హస్తినాపురం కార్పొరేటర్ సుజాత నాయక్ తెలిపారు. డివిజన్ పరిధిలోని అగ్రికల్చర్ కాలనీలో మూడు కోట్ల రూపాయలతో చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు, కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, కోశాధికారి జితేందర్ రెడ్డి తో కలిసి గురువారం పనులను ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల కాలంలో కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. అగ్రికల్చర్ కాలనీలో బీటీ రోడ్లు, సిసి రోడ్లు ముమ్మరంగా చేపట్టనున్నట్లు తెలిపారు. అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాద్ నగరం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలో కోట్లాది రూపాయల నిధులతో ఎస్ ఎన్ డి పి నాలా పనులు, డ్రైనేజీ నిర్మాణ పనులు, సీసీ రోడ్డు నిర్మాణ పనులు, బిటి రోడ్డు నిర్మాణ పనులు, కొత్త కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేసినట్లు వెల్లడించారు. పార్టీలకు అతీతంగా కాలనీలో అభివృద్ధి కోసం కాలనీ వాసులు అభివృద్ధి పనులు అడిగిన వెంటనే నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అనేక కాలనీలో పార్కుల అభివృద్ధి చేపట్టినట్లు సుజాత నాయక్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు గురువారెడ్డి శాస్త్రి, రాజశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, జ్యోతి, వనిత, శిల్ప, గాయత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నరసింహ, సతీష్ గౌడ్ పాల్గొన్నారు.

# దేవరకొండ 17వ వార్డులో ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే

**అభ్యర్థి వైయస్ కరుణాకర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి**

**ఓటర్లను అభ్యర్థించిన ఎమ్మెల్యేనేనావత్ బాలు నాయక్**





దేవరకొండ ఫిబ్రవరి 05 వార్త మిర్రర్::రాష్ట్ర మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు దేవరకొండ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో స్థానిక కార్యకర్తలు,నాయకులతో కలిసి గడపగడపకు వెళ్తూ, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లిఏకుల కరుణాకర్ (వైయస్) ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ లినేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలబడి పనిచేస్తోందని, పేదలు, మధ్యతరగతి వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు.దేవరకొండ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి విజయం సాధిస్తే పట్టణాభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని తెలిపారు.దేవరకొండ పట్టణంలోని 17వ వార్డులో ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించడమే తమ ప్రధాన లక్ష్యమని, త్రాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వైయస్ కరుణాకర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి అపూర్వమైన మద్దతు లభిస్తోందని, ప్రతి వార్డులో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుద్ధుని విగ్రహ మూడవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ..

**కొత్తూరు 1989, 90 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థుల స్ఫూర్తిదాయక చొరవ శాంతి సమానత్వ సందేశాలపై ప్రసంగాలు..**

హైదరాబాద్ వార్త మిర్రర్ :ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ప్రతిష్ఠించిన బుద్ధుని విగ్రహానికి మూడవ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ బుద్ధుని విగ్రహాన్ని 1989,90 విద్యా సంవత్సరానికి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు తమ విద్యాభ్యాస జ్ఞాపకంగా మరియు సమాజానికి శాంతి, అహింస, సమానత్వ సందేశాన్ని అందించాలనే సంకల్పంతో 05-02-2023 తేదీన ప్రతిష్ఠించారు.విగ్రహ ప్రతిష్ఠ జరిగిన నాటి నుంచి ప్రతి సంవత్సరం బుద్ధుని జయంతి, వార్షికోత్సవాలను నిర్వహిస్తూ, బుద్ధుని బోధనలను యువతకు చేరువ చేసే కార్యక్రమాలను పూర్వ విద్యార్థులు కొనసాగిస్తున్నారు. అదే క్రమంలో 05-02-2026 తేదీన మూడవ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ముందుగా బుద్ధుని విగ్రహానికి పూలమాలలు వేసి, ధూపదీప నైవేద్యాలతో నివాళులు అర్పించారు. అనంతరం బుద్ధుని బోధనలు శాంతి, అహింస, మానవత్వం, సమానత్వం నేటి సమాజానికి ఎంత అవసరమో వక్తలు వివరించారు. విద్యతో పాటు విలువలు కూడా అవసరమని, బుద్ధుని జీవితం యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విద్యాసంస్థల పట్ల పూర్వ విద్యార్థుల అనుబంధం స్పష్టంగా కనిపించిందని కళాశాల అధ్యాపకులు అభినందించారు. పాత విద్యార్థులు సమాజానికి ఆదర్శంగా నిలవాలని, ఇలాంటి కార్యక్రమాలు మరెందరో విద్యార్థులకు స్ఫూర్తినివ్వాలని పలువురు అభిప్రాయపడ్డారు.మూడవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల ప్రాంగణం ప్రత్యేకంగా అలంకరించబడింది. విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమం ద్వారా బుద్ధుని సందేశాలు తరతరాలకు చేరాలనే సంకల్పాన్ని పూర్వ విద్యార్థులు మరోసారి స్పష్టం చేశారు.

